

బి.ఆర్.కె.వి. భాస్కరరావు


సింగన్న తల పైకెత్తి ఎండ తగలకుండా నుదుటి మీద అరిచెయ్యి అడ్డం పెట్టుకుని సూర్యుని వంక చూశాడు. వెంటనే తలదించేసుకుని నోట్లో ఉన్న చుట్ట పీకను నేలకేసి విసిరి కొడ్తూ "ఛీ! నీయవ్వా! పొద్దున్నుంచి ఒక్క తల్లి కూడా కాత్తంత 'అన్నం ఎయ్యలేదు. రాన్రాను బిచ్చం ఏత్తం కూడా తగ్గిపోయింది." అనుకుంటూ రోడ్డు ఓరగా ఉన్న చెట్టు కింద కూర్చోబడ్డాడు.

ఓ చేతిలో సీవెండి బొచ్చె, మరో చేతిలో కఱ్ఱ, భుజానికి పెద్ద బేగ్ వేస్కుని తిరుగాడే సింగన్న వయస్సు అరవై పైమాటే. తలంతా అట్టకట్టుకుపోయి అతుకులు కుట్టించుకున్న కోటుతో నిత్యం అడుక్కుతినే సింగన్న కాళ్ళకు రెండు రకాల చెప్పులు ఎప్పుడూ ఉంటాయి. ఏ కాలంలోనైనా సరే ఆ అతుకుల కోటును విడవడు సింగన్న. బహుశా ఆ కోటు వేసుకోవడం దర్జా అనుకుంటాడు కాబోలు.

సింగన్నకు ఆకలేసింది కాని అన్నం లేదు. బియ్యం అయితే ఉన్నాయి. వాటిని అమ్మేసి ఏదో ఒకటి కొనుక్కుని తిందామని అనుకున్నాడు. అంతలోనే తినడంకన్నా కాస్తంత సారా తాగితే చాలు ఆకలి దానంతట అదే తగ్గిపోతుందనిపించింది. అంతలోనే మరి సాయంత్రానికి? అని ఆలోచించేసరికి పోలీసాయన ఇల్లు గుర్తుకు వచ్చింది.

గుర్తుకు రావడమే తరువాయి పోలీసాయన ఇంటికి బయల్దేరాడు సింగన్న. తానున్న చోటుకు రెండు సందుల అవతల రోడ్డు మీద ఉంది పోలీసాయన ఇల్లు. ఆ టైంకి పోలీసాయన భోజనానికి వస్తాడని సింగన్నకు తెలుసు. ఆ సమయంలో వెళ్తేనే పోలీసాయన భార్య విసుక్కునో, కసుక్కునో కాస్తంత ముద్ద పడేస్తుందనీ తెలుసు.

వడివడిగా నడుస్తున్న సింగన్న మొదటి సందు



## ఎవరు మారాలి?

"తారల పర్సనల్ లైఫ్‌తో కెరీర్‌లైఫ్‌ని ముడిపెట్టకూడదు. అలా ముడిపెట్టడం వలన జీవితం నాశనమయిపోతుంది. నేను నటుడిగా ఎంతకాలం కొనసాగుతానో తెలీదుగాని ఈ పద్ధతులు మారాలి మారుస్తాను" అంటున్నాడు ఫర్దీన్.

(అంటే జర్నలిస్ట్‌లు ఫర్దీన్ ఆడమన్నట్టు ఆడాలా?)

దాటే సరికి ఓ చోట ఆగిపోయాడు. ప్రక్కగా చూశాడు. భృకుటి ముడిపడింది.

డ్రైనేజ్ ప్రక్కగా ఎవరో చచ్చిపడి ఉన్నారు. మధ్య వయస్కుడే. వంటి మీద చిరిగిన బట్టలు తప్ప ప్రక్కన మరేమి లేవు.

దగ్గరగా వెళ్ళి చూశాడు సింగన్న 'ఎవరో పాపం!' అనుకుంటూ తిరిగి రోడ్డు మీదకు వచ్చి పోలీసాయన ఇంటివైపు బయల్దేరాడు. కాని సింగన్న ఆలోచనలన్నీ ఆ అనాధ ప్రేతం మీదనే ఉన్నాయి. నడకలో ఇందాకటి వేగం లేదు.

సింగన్న పోలీసాయన ఇంటికి వెళ్ళి ఆయన భార్య పెట్టిన అన్నం తీసుకున్నాడు కాని తినలేదు. ఎందుకో తన దృష్టిని మరల్చుకోలేక పోతున్నాడు. వచ్చిన దారినే తిరుగు ముఖం పట్టిన సింగన్న మరలా ఆ అనాధ శవం ఉన్న చోటుకు వచ్చేసరికి కాలు కదల్లేదు. అలాగే నిలబడి చూశాడు.

కొద్దిసేపటికి అటుగా వెళ్తున్న ఒకడు జేబులోంచి రూపాయి బిళ్ల తీసి ఆ శవం పై విసిరాడు. అది కాస్తా వెళ్ళి పొట్టపై పడింది. ఎండ మీద పడి ఆ బిళ్ళ మెరవడంతో సింగన్న మదిలో కూడా ఓ ఆలోచన మెరిసింది.

తక్షణం అమల్లో పెట్టాడు. డ్రైనేజ్ ఓరగా పడి ఉన్న ఆ శవాన్ని తీసుకు వచ్చి రోడ్డు ప్రక్కగా ఉన్న ఓ యూకలిప్టస్ చెట్టు క్రిందకు చేర్చాడు. దాని ప్రక్కనే కూర్చున్నాడు. తనకు నీడ ఉండేలా చూసుకున్నాడు.

"ఎంతపని చేశావు తమ్ముడో తమ్ముడా! అడుక్కోడాన్కి ఎల్తే ఏ మహాతల్లి నీకు ఏం విషం ఇచ్చిందో, లేకపోతే రాయిలా ఉండేవోడివి ఇలా సచ్చిపడి ఉంటవా? సెప్పరా తమ్ముడో తమ్ముడా!".

అని ఏడుపు లంకించుకునేసరికి సింగన్నను చూసి చాలా మంది జాలిపడ్డారు. జన సమ్మర్దం అక్కడ ఎక్కువగా ఉండటంతో సింగన్న పని మరి కాస్త సులువు అయ్యింది. సింగన్న ఏడుపుకు మోసపోయి కొంతమంది, విషం ఇచ్చినది ఎవరో తెలియకపోయినా తిట్టుకుంటూ మరికొంతమంది సింగన్న తమ్ముని కాని తమ్ముని శవంపై కాసుల వర్షం కురిపించారు.

సింగన్న సాయంత్రం నాలుగయ్యేవరకు అలా ఏడుస్తూనే ఉన్నాడు. చాలా డబ్బు పోగయ్యింది. కళ్ళ ముందు సారా కొట్టు వేశ్యలా రమ్మని సైగ చేస్తోంది.

కాసేపటికి తెల్లటి కారొకటి వచ్చి సరిగ్గా సింగన్న ముందు ఆగింది. వెంటనే ఏడుపు ఆపు చేశాడు. వచ్చింది మున్సిపాలిటీ వాళ్ళా లేక పోలీసులా అర్థం కాక కాసేపు తటపటాయించాడు.

కార్లోంచి తెల్లటి బట్టలు వేసుకున్న నలుగురు యువకులు దిగడం చూసి ధైర్యం తెచ్చుకుని మళ్ళీ ఏడ్వడం మొదలు పెట్టాడు సింగన్న.

"నిన్ను ఎలా మట్టి సేయాలో తెలవడం లేదు తమ్ముడో తమ్ముడా! అడుక్కుతిని కడుపు నింపుకొనేటోళ్ళం మనకి ఎవరు సాయం సేత్తార్రో తమ్ముడో తమ్ముడా! ఈ సిల్లరంతా కల్పినా రిచ్చావోడికి రాదురో తమ్ముడో తమ్ముడా! నాకేంటి దారి తమ్ముడో తమ్ముడా!" అంటూ శోకండాలు పెట్టాడు.

కారులోంచి దిగిన నలుగుర్లోను ఇద్దరు ముక్కుకు అడ్డంగా కర్చీఫ్‌లు పెట్టుకుని సింగన్న దగ్గరకు వచ్చారు. కొంచెం దూరంగానే ఉండి వారిలో ఒకతను "బాబూ ఈ శవం...." అనే లోగానే.

"నా తమ్ముడండి బాబో బాబా! ఈడ్కి అప్పుడే నూరేళ్లు నిండిపోయాయి బాబోబాబా!" అంటూ రెట్టింపు గొంతుతో చేతుల్తో గుండెను బాదుకుంటూ ఏడ్చేడు.

అతను కొంచెం సేపు ఆగి "చూడు బాబు! ఇతను ఎప్పుడు చచ్చిపోయాడు?" అని అడిగాడు.

"పొద్దున్నే సచ్చిపోయాడు బాబు! ఈడు నేను అన్నదమ్ములం బాబూ! ఈణ్ణి మట్టిసేత్తాన్కి డబ్బు ల్లేవు బాబూ తమరెవరో పెద్దోల్లా ఉన్నారు. కొత్తంత సాయం సేయండి బాబు!" అని ఏడుస్తూనే సింగన్న

## నీ కోసం

ప్రియతమా, ప్రాణనేస్తమా
నా చిన్ని హృదయంలోని
మధుర భావన నీవే
చుట్టూ ఎంత వీరున్నా
తొలకరిజల్లు కోసం ఎదురు చూసే
చకోర పక్షిలా,
నీ కోసం ఎదురు చూస్తున్నా
కలలో తప్ప
ఇలలో మనం కలవలేమని తెలిసినా
నీ కోసం ఎదురు చూస్తూంటా
నీ చిన్ని కళ్ళతో
ఏ మంత్రం వేశావో
ఏ చిత్రం చేశావో
నను మంత్ర ముగ్ధుడ్ని చేశావు
మనం కలిసున్న కొన్ని రోజులూ
కళ్ళతో పరిచయాలు తప్ప
కలిసి మాటాడింది లేదు
విరిసీ విరియని
మల్లిమొగ్గలాంటి నీ మోములోని
అమాయకత్వం
సర్వభావాల్ని
కళ్ళతోనే పలికిస్తూ
ఆ చిన్ని కళ్ళలో నను బంధించావు
సర్వభావాల్ని పలికించే నీ నయనాలు
నా హృదయాన్ని బంధించాయి.
మన తనువులు దూరంగా ఉన్న
నా మనసు నీ చుట్టూ తిరుగుతోంది
నిను కలవలేనన్న నిజం మాత్రం
గాలిలో దీపంలా రెపరెపలాడుతోంది
అది ఆరకుండా కాపాడతావని ఆశిస్తున్నా.

**- సి. శ్యామ సుందరం**

వివరాలు చెప్పాడు.

"చూడు! నీకు అభ్యంతరం లేకపోతే మీ తమ్ముడి శవాన్ని మేం తీసుకు వెళ్ళి మెడికల్ కాలేజిలో ప్రాక్టికల్స్‌కు ఉపయోగించుకుంటాం" అని ఇంకా చెప్పబోతుండగానే మధ్యలో....

"వద్దు బాబో వద్దు. మా తమ్ముణ్ణి ముక్కలు ముక్కలుగా నరక్కండి బాబు!" అంటూ మరింత గట్టిగా ఏడ్చాడు సింగన్న.

## మాధురీ 'శుభ్ వివాహ్' మూణ్ణాళ్ళ ముచ్చటేనా?



హిందీ నటి మాధురీ దీక్షిత్ 'శుభ్ వివాహ్' మూణ్ణాళ్ళ ముచ్చటే అయేటట్లుంది! (ఆమె వివాహం గురించి అనుకుంటున్నారా? కాదండీ!) ఆమె నటించిన 'శుభ్ వివాహ్' ధారావాహిక సీరియల్ సోనీ టీవీలో దీపావళి నుంచే ప్రసారం కావాల్సివుంది. అయితే దూరదర్శన్‌లో ప్రసారం అవుతున్న 'స్వయంవర్' సీరియల్ నిర్మాతలు, 'శుబ్ వివాహ్' తమ సీరియల్‌కు అనుకరణ అని కేసు పెట్టడంతో ఈ 'శుభ్ వివాహ్' ప్రసారం కాకుండానే ఆగిపోయింది. పాపం నిర్మాతలు ఇప్పటకే 30 భాగాలు షూటింగ్ చేశారట. పేరు మార్చి ప్రసారం చేయాలని సోనీ టీవీ వారు ప్రయత్నించినా ఫలితం కనబడలేదట. ఇప్పటి వరకూ తీసిన 30 భాగాలు 'ఫోకస్ గ్రూప్' వారికి చూపించి, అనేక మార్పులు చేర్పులు చేసినా సీరియల్ ఇప్పట్లో ప్రసారం అయ్యే సూచనలు కనిపించడంలేదట. బుల్లితెరపై మాధురి లెగ్ ప్రభావం ఇలా ఉందేంటబ్బా అని నిర్మాతలు తలలు బ్రద్దలు కొట్టుకుంటున్నారట పాపం!

(వెండి తెరపైకి వచ్చినప్పుడు కూడా మాధురిని ఐరన్ లెగ్గనే అనేవారు. తరువాతనే హిట్లు కొట్టింది. ఈ విషయం నిర్మాతలకి తెలిసినట్లు లేదు.) ❁

అంతలో ప్రక్కనున్న ఇంకో మెడికల్ కాలేజి వ్యక్తి కాస్తంత విసుగ్గా "చూడవయ్యా మీ తమ్ముణ్ణి మేం ఊర్కనే తీసుకుపోం. ఎంతో కొంత డబ్బిస్తాం" అన్నాడు.

కొంచెం ఏడుపు తగ్గించి "బాబుగారు! ఎంతిత్తారేంటి?" నెమ్మదిగా అడిగాడు సింగన్న.

"వందో, రెండొందలో."

"వద్దు బాబో వద్దు మా తమ్ముణ్ణి ఇలాగే మట్టి సేసేత్తాను. నాకాడ డబ్బుల్లేకపోతే నా రత్తాన్ని అయినా అమ్మి డబ్బు తీసుకొత్తాను. అంతే కాని మీ లాంటి కసాయివోళ్ళకి ఇవ్వను" అని శవం మీద పడి మరీ ఏడుస్తూ అనేసరికి, అతనికి మరింత చిర్రెత్తు కొచ్చింది.

దాంతో "ఏయ్! నోర్ముయ్! ఏంటి నాటకా లాడ్తున్నావ్? అసలు వీడు నీ తమ్ముడేనా? సాక్ష్యం చూపించు. ఏదో లేనివాడివి కదా అని డబ్బిస్తామంటే స్టైలు కొడ్తున్నావా? ఉదయమే మున్సిపాలిటి వాళ్ళు ఇక్కడొక అనాధ శవం ఉంది కావలిస్తే మీరు ప్రాక్టికల్స్‌కు ఉపయోగించుకోండి షూకెలాంటి అభ్యంతరం లేదని ఫోన్ చేస్తే వచ్చాం. తీరా చూసేసరికి నువ్వు నీ తమ్ముడి శవం అని చెప్తున్నావ్! వాళ్ళేమో ఇది అనాధ శవం అని వీడికి ఎవరూ లేరని రికార్డులు చూపించారు. ఎవర్ని నమ్మాలి? నీ వాలకం చూస్తే ఈ శవం మీద బిజినెస్ చేస్కునే వాడిలా ఉన్నావ్! నిజం చెప్పు ఇది నీ తమ్ముడి శవమేనా? లేకపోతే పోలీసుల్తో చెప్పి నిన్ను ఛీటింగ్ కేసు కింద అరెస్టు చేయిస్తాం" అని బెదిరించేసరికి సింగన్న పై ప్రాణాలు పైనే పోయాయి.

కాని పైకి భయాన్ని కన్పించనీయకుండా "నిజంగా ఇది నా తమ్ముడి శవమే బాబుగారూ! మాలాంటి అడుక్కు తినేటోళ్లికి సాచ్చాలు ఏంటి బాబు! తమలాంటి పెద్దోల్లే ఇట్టా అంటే ఎట్టా బాబూ? ఏదో బాధతో అట్టా అనే అన్నాను నేను. సమించండి బాబు! తమలాంటి పెద్దోల్లకి మా లాంటోళ్ల శవాలు పనికొత్తాయంటే నాకంతకన్నా సంతోషం ఏవుంటాది బాబూ! తీసుకెళ్లండి బాబు! ఒక్క పైసా కూడా ఇవ్వొద్దు తీసుకెల్లండి" అంటూ ముఖాన్ని ప్రక్కకి తిప్పుకుని ఏడ్వసాగాడు సింగన్న. దాంతో మొదటగా మాట్లాడిన వ్యక్తి కరిగిపోతూ "బాధపడకు బాబూ! ఇదిగో ఈ ఐదువందలు తీస్కో" అంటూ సింగన్న చేతిలో ఐదు వందల కాగితం పెట్టాడు.

సింగన్న వారి వంక చూడలేదు. చేతిలోని కాగితాన్ని మాత్రం గట్టిగానే పట్టుకున్నాడు.

మిగతా ఇద్దరూ వచ్చి ఆ శవాన్ని కారులోకి చేర్చారు.

అక్కడ చేరిన జనమంతా నెమ్మదిగా ఒక్కొక్కరూ వెళ్ళిపోసాగారు బాధా తప్త హృదయాల్తో.

అప్పటికే కొంత చిల్లరను దాచేసిన సింగన్న మిగతా చిల్లరతో పాటుగా ఐదువందల నోటును కలిపి ఓ మూట కట్టి సంచీలో ఉంచుకుని సంచీని భుజాన్కి తగిలించుకుని అక్కణ్ణుంచి బయల్దేరాడు.

'ఏడొందలు దాకా ఉండొచ్చు' అనుకుంటూ సారా కొట్టు వైపు నడిచాడు సింగన్న. మసక చీకటి పడుతోంది. ఉదయం నుంచి అన్నం తినలేదు. దానికి తోడు దాహం.

ఎదర్నా తిని కాసిన మంచి నీళ్ళు త్రాగి సారా కొట్టుకు వెళ్దామనుకున్నాడు సింగన్న. కాని సంచీలోని బరువు అతణ్ణి స్థిమితంగా ఉండనీలేదు. ఏకంగా సారాతోనే ఆకలి దప్పికలు తీర్చుకుందామని నిర్ణయించుకున్నాడు. 'కడుపు నిండా సారా తాగి చాలా కాలమయ్యింది. అప్పుడెప్పుడో ఎలక్షన్లో తాగిన గుర్తు' అనుకుంటూ సారా కొట్లోకి అడుగెట్టాడు.

అప్పట్నుంచి మొదలు పెట్టి రాత్రి పన్నెండు అయ్యే వరకూ త్రాగుతూనే ఉన్నాడు. తెచ్చుకున్న డబ్బులన్నీ ఖాళీ అయిపోయాయి. మిగిలిన డబ్బుల్తో చివరగా కొనుక్కున్న సారాను ఓ సీసాలో పోసుకుని బయటకు వచ్చాడు. తూలుతూ రోడ్డు మీదకు వచ్చాడు. నడి రేయి కావడం వల్ల పెద్దగా ట్రాఫిక్ లేదు.

సింగన్న ఓ చోట తూలి పడిపోయాడు. కాని చేతిలోని సారా సీసా పడిపోకుండా జాగ్రత్తపడ్డాడు. పడిన వాడు వెంటనే లేవకుండా అటు ఇటు దొర్లాడు. కడుపులో కాస్తంత ఖాళీ అయినట్టన్పించింది. మరో రెండు గుక్కలు తాగాడు.

త్రేన్పు రాకపోయినా ప్రయత్నించాడు. త్రేన్పు వస్తే పొట్ట మరికొంత ఖాళీ అవుతుందని సింగన్న ఆశ. రాలేదు పాపం.

అయినా ఆశ చావని సింగన్న తాగడం మొదలెట్టాడు. రెండు గుక్కలు వేశాడో లేదో ఉక్కిరి బిక్కిరి అయి దగ్గొచ్చింది. దాంతో ముక్కు ద్వారా, నోటి ద్వారా సారా బయటకొచ్చింది. ఆపుకుందామని ప్రయత్నించినా దగ్గు ఆగలేదు. ముక్కు ద్వారా నోటి ద్వారా సారా రావడం కూడా ఆగలేదు. ఆ దగ్గులోనే పెద్దగా ఓ దగ్గు వచ్చేసరికి నోటి ద్వారా ముక్కుద్వారా సారాకు బదులు రక్తం వచ్చింది. రక్తంతో పాటుగానే సింగన్న ప్రాణాలు కూడా బయటకు వచ్చి అనంత వాయువుల్లో కలసిపోయాయి. అతని చేతిలోని సారా సీసా క్రింద పడి బ్రద్దలయ్యింది.

కర్మసాక్షి ఉదయించేసరికి మరో అనాధ శవం సింగన్న రూపంలో రోడ్డు మీద పడి ఉంది. మరో సింగన్న ఆ శవం దగ్గరకు చేరాడు. కథ మామూలే, అడుక్కోవడం మొదలు పెట్టాడు. కర్మసిద్ధాంతాన్ని నమ్మిన ప్రజలు కూడా పుణ్యం కోసం డబ్బులు వేయడం మానలేదు. ఎంతైనా భూమి గుండ్రంగా ఉంది కదా! ❁